STUAP
రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
The State Teachers' Union, Andhra Pradesh
STU
H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# నూతన ఆటోమాటిక్ అడ్వాన్స్‌మెంటు స్కీముపై వివరణ

సమర్పణః **శ్రీ డి. దేవరత్నం,** స్కూలు అసిస్టెంట్(మాథ్స్) జి.ప.ఉ.పాఠశాల, పిడుగురాళ్ళ. సెల్ నెంః 9949407437

**శ్రీ షేక్ మహమ్మద్ రఫీ**, సె.గ్రే.టీ. మం.ప.ప్రా.పాఠశాల(యస్.ఆర్.పి.టి) పిడుగురాళ్ళ 9290794844

ఉత్తమోత్తమమైన చదువులు, అర్హతలుండి ఉపాధ్యాయవృత్తిలో ఎలాంటి ప్రమోషన్లు పొంద లేని స్థితిలో వున్న వారి సంక్షేమం కోసం ఉపాధ్యాయ సంఘాల కృషి ఫలితముగా,సుదీర్ఘమైన పోరాటం వలన 1974 స్కేళ్ళలో సెలక్షను గ్రేడులు, తదుపరి 1980-81 మధ్యకాలములో జరిగిన ఉపాధ్యాయుల ఆందోళనల కారణంగా 1978 స్కేళ్ళలో ది.1/4/81 నుండి జి.ఓ.నెం.117 తేది, 25/5/81 మరియు జి.ఓ.164 తేది.1/6/82 ప్రకారంగా 10/15 సం॥ల స్కేళ్ళ ఎ.ఎ.యస్. వరింప చేయడం జరిగిన ది.మరియు సమైక్య ఉపాధ్యాయ, ఉద్యమ ఫలితంగా ది. 1-12-1982 నుండి రీ గ్రూపింగ్ స్కేళ్ళు సాధించు కోవడం జరిగినది. ఈ రీ గ్రూపింగ్ స్కేళ్ళ నుండి ఇప్పటి వరకు పి.ఆర్.సి.ల యొక్క ప్రతిపాదనలు అమలుల ప్రకారముగా **ఆటోమాటిక్ అడ్వాన్స్‌మెంటు స్కీము** నందు (ఎ.ఎ.యస్) వచ్చిన మార్పులు గమనించుదాం.

## AAS IN RE-GROUPING SCALES as per G.O.Ms.No. 78, Dated: 13/3/1984 w.e.f. 1/12/1982

| Category | Ordinary | Spl.Grade (10Years) | Spl.Promotion Post(15 Yrs) |
|---|---|---|---|
| S.G.T | 530-850 | 550-900 | 700-1200 |
| S.A | 700-1200 | 750-1300 | 900-1500 |
| H.M | 900-1500 | 1050-1600 | 1150-1700 |

## AAS IN PRC 1986 SCALES as per G.O.Ms.No.347, Dated:17/11/1989 w.e.f. 1/7/1986.

ఈ పి.ఆర్.సి. నందు 10/15 సం॥ల ష్కేళ్ళతో పాటుగా, 22 సం॥ల సర్వీసు పూర్తి చేసిన వారికి నూతనముగా ప్రత్యేకమైన స్కేలును వర్తింపచేశారు.వీరి పిక్సేషన్ యఫ్.ఆర్.22ఎ(1) ననుసరించి యఫ్.ఆర్.31(2) ప్రకారముగా స్థిరీకరణ జరుగును.మరియు 10/15 స్కేళ్ళ తదుపరి పదోన్నతి వచ్చిన యొడల వారికి యఫ్.ఆర్.22బి ప్రకారంగా 22 సం॥ల తదుపరి పదోన్నతి వచ్చిన యెడల యఫ్.ఆర్.22ఎ(1) ప్రకారముగా వేతన స్థిరీకరణ జరుగును.

| Category | Ordinary | Spl.Grade10Yrs. | SPP-I 15Yrs. Ist.Level Prom. | SPP-I I 22Yrs. IInd.Level Prom. |
|---|---|---|---|---|
| S.G.T | 1010-1800 | 1050-1945 | 1280-2440 | 1550-3050 |
| S.A | 1280-2440 | 1330-2630 | 1550-3050 | 1810-3500 |
| H.M | 1550-3000 | 1810-3230 | 1980-3500 | 2150-3690/2410-4050 |

## AAS IN PRC 1993 SCALES as per G.O.Ms.No.311, Dated:20/8/1993. W.e.f. 1/7/1992.

ఈ పి.ఆర్.సి. నందు 10/15/22 స్కేళ్ళ స్థానే నూతనంగా 8/16/24 స్కేళ్ళను ప్రవేశ పెట్టి ఉపాధ్యాయ లోకాన్ని ఆశ్చర్యపరచేవిధంగా గతంలోని 22 సం॥ల యస్.పి.పి-॥ స్కేలును రద్దు పరచి, దీని స్థానే 24 సం॥ల సర్వీసుకు ప్రత్యేకమైన స్కేలు లేకుండా ఒక ఇంక్రిమెంటు పాత స్కేలు (యస్.పి.పి.-।)లోనే మంజూరు చేసియున్నారు. మరియు 8/16/24 స్కేళ్ళను లబ్ది పొందని వారికి మాత్రమే పదోన్నతి నందు యఫ్.ఆర్.22బి ప్రకారంగా వేతన స్థిరీకరణ జం॥గును. 8/16 స్కేళ్ళు లబ్ది పొందితే వారికి ఫిక్సేషన్ యఫ్.ఆర్.22ఎ(1) ననుసరించి యఫ్.ఆర్.31(2) ప్రకారముగా స్థిరీకరణ జరుగును. 24 సం॥ల వినియోగించుకొనినచో తదుపరి ఇంక్రమెంటు ఒక సం॥ము తర్వాత ఇవ్వబడును కాని పాత ఇంక్రిమెంట్ రాదు.

| Category | Ordinary | Spl.Grade 8 Yrs. | SPP 16Yrs. Ist.Level Prom. | SPP 24Yrs. |
|---|---|---|---|---|
| S.G.T | 1975 - 4010 | 2075 - 4270 | 2525 - 5390 | 2525 - 5390 |
| S.A | 2525 - 5390 | 2600 - 5580 | 3110 - 6380 | 3110 - 6380 |
| H.M | 3110 - 6380 | 3310 - 6840 | 3640 - 7580 | 3640 - 7580 |

## AAS IN PRC 1999 SCALES as per GO.No.150, Dated:1/9/1999 w.e.f. 1/7/1998.

ఈ పి.ఆర్.సి. నందు గతములో వలె 8/16/24 స్కేళ్ళను ఉంచడం జరిగింది. కాని ఫస్ట్ లెవెల్ పదోన్నతి, సెకండ్ లెవెల్ పదెన్నతికి అవసరమైన శాఖా పరమైన డిపార్టుమెంటు టెస్టులు (ఇ.ఓ. & జి.ఓ)లకు 45/50 సం॥ల వయస్సు వుంటే జి.ఓ.నెం 225 తేది.18/5/1999 ప్రకారముగా మినహాయింపును ఇవ్వటమైనది.

| Category | Ordinary | Spl.Grade 8 Yrs. | SPP 16Yrs. Ist.Level Prom. | SPP 24Yrs. |
|---|---|---|---|---|
| S.G.T | 3750 - 7650 | 3950-8150 | 4850-10250 | 4850-10250 |
| S.A | 4850-10250 | 5000-10600 | 5980-12110 | 5980-12110 |
| H.M | 5980-12110 | 6350-13030 | 6950-14425 | 6950-14425 |

## AAS IN PRC 2005 SCALES as per G.O.No. 241, Dated: 28/9/2005. W.e.f. 1/7/2003.

ఈ పి.ఆర్.సి.నందు 8/16/24 సం॥ల ష్కేళ్ళను కొనసాగించుచూ 24 సం॥ల సర్వీసుకు ప్రత్యేకమైన స్కేలును పునరుద్ధరించటం జరిగినది. మరియు 8/16 సం॥ల స్కేళ్ళను పొందిన తదుపరి పదోన్నతి పొందితే వీరికి యఫ్.ఆర్.22బి ప్రకారముగా వేతన స్థిరీకరణ జరుగును. 24 సం॥ల స్కేలు తదుపరి పదోన్నతి పొందితే వీరి యొక్క వేతన స్థిరీకరణ యఫ్.ఆర్.22 ఎ(1) అనుసరించి యఫ్.ఆర్. 31(2) ప్రకారం జరుగును. గత పిఆర్.సి లో మాదిరిగానే ఫస్ట్ లెవెల్ పదోన్నతి, సెకండ్ లెవెల్ పదోన్నతికి అవసరమైన శాఖా పరమైన డిపార్టుమెంటు టెస్టులు (ఇ.ఓ. & జి.ఓ)లకు 45/50 సం॥ల వయస్సు వుంటే జి.ఓ.నెం 225 తేది.18/5/1999 ప్రకారముగా మినహాయింపును కొనసాగించడమైనది.

| Category | Ordinary | Spl.Grade 8Yrs. | SPP-I 16Yrs. Ist.Level Prom. | SPP-I I 24Yrs. IInd.Level Prom. |
|---|---|---|---|---|
| S.G.T | 5470 - 12385 | 5750 - 13030 | 7200 – 16925 | 9285 - 21550 |
| S.A | 7200 - 16925 | 7385 - 17475 | 9285 – 21550 | 10285 - 24200 |
| H.M | 9285 - 21550 | 10285 - 24200 | 10285 - 24200 | 12385 - 27750 |

**PRESENT NEW A.A.S. IN PRC 2010 SCALES as per G.O.No.96,Dated: 20 /5/2011.W.e.f.1/2/2010.**

ఈ పి.ఆర్.సి.2010 ప్రతిపాదనలు ప్రకారం గతంలోని 8/16/24 స్కేళ్ళ స్థానంలోనే ఉపాధ్యాయులకు బెనిఫిట్ ఎక్కువ పొందుటకు 6/12/18/24 స్కేళ్ళను వర్తింప జేయడం ఆశాజనకంగా వున్ననూ, వీనిని అమలు పరచుటలో గత పిఆర్.సి.ల నందు ఎ.ఎ.యస్.స్కీము అమలు తేదీలు 1/7/1986, 1/7/1992,1/7/03 మాదిరిగానే ది. 1/7/2008 నుండి కాకుండా ఈ నూతన స్కేళ్ళను ది.1/2/2010 నుండి అమలు పరచుట నందు ఆర్థిక శాఖ యొక్క పరిణితిని మనము గమనించాలి. దీని వలన ది. **1/2/2010 కి** ముందు పదోన్నతి పొందిన వేల కొలది ఉపాధ్యాయ లోకంకు ఆర్థిక పరమైన అన్యాయం జరిగింది అనుటలో అతిశయోక్తి లేదు. మరియు 18 సం॥ల స్కేలు తదుపరి ఇంక్రిమెంటును ఏ విధంగా (నార్మల్ ఇంక్రిమెంటు లేక సం॥ము తదుపరి)మంజూరు చేయాలో అనే సందిగ్ధత వలన పలు సమస్యలు ఉత్పన్నమవుచున్నాయి. ఈ స్కీము నందు 6/12/18 సం॥ల స్కేళ్ళ తదుపరి పదోన్నతి పొందితే వీరికి యఫ్.ఆర్.22బి ప్రకారముగా వేతన స్థిరీకరణ జరుగును.అదే విధంగా 24 సం॥ల స్కేలు తదుపరి పదోన్నతి పొందితే వీరి యొక్క వేతన స్థిరీకరణ యఫ్.ఆర్.22 ఎ(1) అనుసరించి యఫ్.ఆర్. 31(2) ప్రకారం జరుగును. ఈ స్కీము నందు 6/12/24 సం॥ల స్కేళ్ళ నందు వేతన స్థిరీకరణ యఫ్.ఆర్.22 ఎ(1) అనుసరించి యఫ్.ఆర్. 31(2) ప్రకారం జరుగును. కాని 18 సం॥ల స్కేలు నందు వేతన స్థిరీకరణ తదుపరి యఫ్.ఆర్.31(2) ప్రకారం పాత ఇంక్రిమెంటు కొనసాగునా లేదా అనేదిమరియు ది.1-2-2010తదుపరి వెంటనే ది.28-6-2010న ప్రమోషను పొంది వేతన స్థిరీకరణ జరిగియున్న వారికి, ఇపుడు ఏవిధంగా 18 సం॥ల వేతన స్థిరీకరణ చేయాలి సందిగ్ధం

.**6 సం॥ల స్పెషల్ గ్రేడు:** ఉద్యోగి ఒకే కేడరులో 6 సం॥ల సర్వీసును పూర్తి చేసిన సందర్భంలో స్పెషల్ గ్రేడు స్కేలు ఇస్తారు. దీనికి ఉద్యోగి ప్రస్తుతం పనిచేయుచున్న వేతన స్కేలు కన్నా తదుపరి స్కేలును మంజూరు చేయుదురు. ఈ స్కేలు పొందుటకు ఎటువంటి అదనపు అర్హతలు అవసరం లవు. పదోన్నతి ఛానల్‌లేని ఉద్యోగులకు అనగా క్రాఫ్ టీచర్స్, డ్రాయింగ్ టీచర్స్ మరియు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కూడాను అందరి వలె స్కేలును మంజూరు చేయుదురు.

| CATEGORY | S.G.T.(10900-31550) | S.A(14860-39540) | HM (18030-43630) |
|---|---|---|---|
| 6 Yrs.Spl.Gr. | 11530-33200 | 15280-40510 | 19050-45850 |

**12సం॥ల స్పెషల్ ప్రమోషన్ పోసు-1ఎ:**ఉద్యోగి ఒకే కేడరులో 12 సం॥ల సర్వీసును పూర్తి చేసిన సందర్భంలో ఈ స్కేలునుమంజూరు చేయుదురు. దీనిని పొందుటకు ప్రస్తుతం పనిచేయుచున్న పోస్టుకు తదుపరి మొదటి స్థాయి పదోన్నతి పోస్టుకు అర్హతలు కలిగి వుండాలి. ఉదా: సెకండరీ గ్రేడు టీచరుకు తదుపరిపదోన్నతి స్కూలు అసిస్టెంటు లేక యల్.యఫ్.యల్.హెచ్.యం.పోస్టు అర్హతలు కనీసం ఇంటర్, టి,టి.సి వుంటే చాలును.అదే విధంగా స్కూలు అసిస్టెంట్‌కు తదుపరి పదోన్నతి గ్రేడు-2 హెచ్. యం.పోస్టు లేక యం.ఇ.ఓ. పోస్టు. అర్హతలు.బి.ఎ.,బి.ఇడి., మరియు డిపార్టుమెంటు టెస్టులు(ఇ.ఓ.& జి.ఓ.) కలిగివుండాలి.

| CATEGORY | S.G.T.(10900-31550) | S.A(14860-39540) | HM(18030-43630) |
|---|---|---|---|
| 12 Yrs.SPP-IA | 14860- 39540 | 18030 -43630 | 19050-45850 |

**12సం॥ల స్పెషల్ అడ్‌హాక్ ప్రమోషన్ పోస్టు-1ఎ:** ఉద్యోగి ఒకే కేడరులో 12 సం॥ల సర్వీసును పూర్తి చేసిన సందర్భంలో పదోన్నతి ఛానల్ లేని ఉద్యోగులకు అనగా క్రాఫ్ట్ టీచర్స్, డ్రాయింగ్ టీచర్స్ మరియు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, క్రింది స్పెషల్ గ్రేడు స్కేలుకు తదుపరి స్కేలును మంజూరు చేయుదురు. దీనిని పొందుటకు ప్రస్తుతం పనిచేయుచున్న పోస్టుకు తదుపరి మొదటి స్థాయి పదోన్నతి పోస్టుకు అర్హతలు కలిగి వుండాలి.ఉదా:సెకండరీగ్రేడు టీచరుకు తదుపరి పదోన్నతి స్కూలు అసిస్టెంటు లేక యల్.యఫ్ యల్.హెచ్.యం.పోస్టు అర్హతలు కనీసం ఇంటర్, టి,టి.సి వుంటే చాలును.అదే విధంగా స్కూలు అసిస్టెంటుకు తదుపరి పదోన్నతి గ్రేడు-2 ప్రధానోపాధ్యాయులు లేక యం.ఇ.ఓ. పోస్టు. అర్హతలు.బి.ఎ.,బి.ఇడి., మరియు డిపార్టుమెంటు టస్టులు (ఇ.ఓ.& జి.ఓ.) కలిగివుండాలి.

| CATEGORY | S.G.T.(10900-31550) | S.A(14860-39540) | HM(18030-43630) |
|---|---|---|---|
| 12Yrs.SAPP-IA | 11860 - 34050 | 16150 - 42590 | 19050-45850 |

**18సం॥లస్పెషల్ ప్రమోషన్ పోస్టు-1బి/స్పెషల్ అడ్‌హాక్ ప్రమోషన్ పోస్టు-1బి:** ఈ స్కేలును పొందుటకు పై 12 సం॥ల స్కేలుకు ఎటువంటి విద్యార్హతలు అవసరమో అవే ఈ స్కేలు పొందుటకుఅవసరం. అదనపు అర్హతలు అవసరం లేదు. స్కేలు నందు కూడా ఎటువంటి మార్పు లేదు.

**24సం॥ల స్పెషల్ ప్రమోషన్ పోసు-2:**ఉద్యోగి ఒకే కేడరులో 24సం॥ల సర్వీసును పూర్తి చేసిన సందర్భంలో ఈ స్కేలునుమంజూరు చేయుదురు. దీనిని పొందుటకు ప్రస్తుతం పనిచేయుచున్న పోస్టుకు తదుపరి రెండవ స్థాయి పదోన్నతి పోస్టుకు అర్హతలు కలిగి వుండాలి. ఉదా: సెకండరీ గ్రేడు టీచరుకు తదుపరి రెండవ స్థాయి పదోన్నతి గ్రేడు-2 హెచ్.యం. లేక యం.ఇ.ఓ. పోస్టు అర్హతలు బి.ఎ.,బి.ఇడి., మరియు డిపార్టుమెంటు టెస్టులు(ఇ.ఓ.& జి.ఓ.) కలిగివుండాలి.అదే విధంగా స్కూలు అసిస్టెంట్లకును.

| CATEGORY | S.G.T.(10900-31550) | S.A(14860-39540) | HM(18030-43630) |
|---|---|---|---|
| 24 Yrs.SPP-II | 18030-43630 | 18030-43630 | 21820-48160 |

**24సం॥ల స్పెషల్ అడ్‌హాక్ ప్రమోషన్ పోసు-2:**ఉద్యోగి ఒకే కేడరులో 24 సం॥ల సర్వీసును పూర్తి చేసిన సందర్భంలో పదోన్నతి ఛానల్ లేని ఉద్యోగులకు అనగా క్రాఫ్ట్ టీచర్స్, డ్రాయింగ్ టీచర్స్ మరియు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, క్రింది స్పెషల్ అడ్‌హాక్ ప్రమోషన్ పోస్టు -1ఎ&బి స్కేలుకు తదుపరి స్కేలును మంజూరు చేయుదురు దీనిని పొందుటకు ప్రస్తుతం పనిచేయుచున్న పోస్టుకు తదుపరి రెండవ స్థాయి పదోన్నతి పోసుకు అర్హతలు కలిగి వుండాలి. ఉదా: సెకండరీ గ్రేడు టీచరుకు తదుపరి రెండవ స్థాయి పదోన్నతి గ్రేడు-2 హెచ్.యం. లేక యం.ఇ.ఓ. పోస్టు అర్హతలు బి.ఎ.,బి.ఇడి., మరియు డిపార్టుమెంటు టెస్టులు(ఇ.ఓ.& జి.ఓ.) కలిగివుండాలి.అదే విధంగా స్కూలు అసిస్టెంట్లకును.

| CATEGORY | S.G.T.(10900-31550) | S.A(14860-39540) | HM(18030-43630) |
|---|---|---|---|
| 24Yrs.SAPP-II | 12550-35800 | 18030-43630 | 20680-46960 |

**కొన్ని ముఖ్యాంశాలు:**1) ఒక కేడరునందు 6/12/18/24 స్కేళ్ళు పొందిన తదుపరి పదోన్నతి పొందివుంటే పదోన్నతి కేడరు నందు 6/12 సం॥ల స్కేళ్ళు వర్తించవు. 2) 6/12/18/24 సం॥ల సర్వీసు ది.1/2/2010కి ముందు ఎప్పటికి అయిననూ ది. 1/2/2010 నుండి వేతన స్థిరీకరణ చేయుదురు గాని పిఆర్‌సి అమలు తేది.1/7/2008 నుండి కాదు. 3) ది.1/2/2010 నుండి ది. 31-5-2011 వరకు ఎరియర్సు సంబంధితుల పి.యఫ్ అకౌంట్సుకు సర్దుబాటు చేయును. ది.1/6/2011 నుండి మాత్రమే నగదు రూపంలో చెల్లించ బడును. 4) ది.1/2/2010 ముందు కాలంలో మరియు ఆనాటికి ఒకే కేడరు నందు వుంటేనే ఈ స్కేలు పొందుటకు అర్హులు. 5) ది.1/2/2010 తదుపరి పదోన్నతి పొందిన వారికి ది.1/2/2010 నాటికి అర్హతగల *6/12/18/24 సం॥ల* స్కేలు ఫీడర్ కేటగిరి నందు వేతన స్థిరీకరణ చేసి తదుపరి వేతనం రివైజ్ చేయబడును.6)గతంలో ది.1/2/10 తదుపరి 8/16సం॥ల స్కేల్సు నందు వేతన స్థిరీకరణ చేయించు కొనిన వారు, తప్పని సరిగా ది.1/2/2010 నాటికి 6/12 సం॥లనందు వేతన స్థిరీకరణను రివైజ్ చేయంచు కొనవలయును.